రక్తదాన శిబిరం



రేతిగల్లిలో రక్తదాన చేస్తున్న పోలీసులు

గోల్కొండ: సేవా కార్యక్రమాలకు యువత ఉత్సాహంగా ముందుకువస్తున్నారని గోల్కొండ ఇన్‌స్పెక్టర్ బి.సైదులు అన్నారు. గోల్కొండ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం రేతిగల్లీ జీఎంకే ఫ్రైడ్ ఫంక్షన్‌హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా రక్తదానం చేయడానికి గోల్కొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన సిబ్బంది రావడాన్ని ఆయన అభినందించారు. ఈ రక్తదాన శిబిరంలో 220 మంది రక్తాన్ని దానం చేశారు. ఈ విధంగా వచ్చిన రక్తాన్ని నిలోఫర్ ఆసుపత్రి వారికి అందించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ డీఐ రాజేశ్వర్‌ప్రసాద్, అడ్మిన్ ఎస్సై శ్రీలత, డీఎస్సై మహ్మద్ రఫీక్, పీస్ కమిటీ సభ్యులు ఆబేద్, అక్బర్, లక్ష్మీయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన టోలిచౌకీలోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. నియోజకవర్గంలో నిరుపేదలు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి సంక్షేమ పథకాల వల్ల ప్రయోజనం పొందారన్నారు. మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మహిళల కోసం స్వయం ఉపాధికి పనికి వచ్చే వివిధ రకాల కోర్సులు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆయన వెంట సయ్యద్ రఫత్ హుస్సేన్ తదితరులున్నారు.

ఘనంగా అయ్యప్ప స్వామి విషు పూజ



గౌలిపురా: శ్రీరాంనగర్ కాలనీలో అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం మణికంఠ పాదయాత్ర బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విషు పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటలకు గణపతి హోమం, 6.30 గంటలకు అయ్యప్ప స్వామి అభిషేకం, 10.30 గంటలకు దీపారాధన, మధ్యాహ్నం ఒంటి గంటకు పడి హారతి, 1.30 గంటలకు అన్న ప్రసాదం నిర్వహించారు. అనంతరం శరణ కీర్తన భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు.

నోట్ పుస్తకాల పంపిణీ



చార్మినార్: డల్లు సత్యనారాయణ సేవలు చిరస్మరణీయమని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేష్ అన్నారు. డల్లు యువసేన అధ్యక్షుడు డల్లు శివ ఆధ్వర్యంలో సత్యనారాయణ 11వ వర్ధంతిని సోమవారం దారుషిఫాలోని రెయిన్‌బో హోమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రెయిన్‌బో హోమ్‌లోని చిన్నారులకు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. యూత్ కాంగ్రెస్ నాయకులు శశియాదవ్, అనీల్, సందీప్ కుమార్‌గౌడ్, చైతన్య యూత్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సుశీల్‌కుమార్, జానీ, భాస్కర్, నికాంత్ పాల్గొన్నారు.

ఎయిర్ కూలర్ల వితరణ



సాక్షి, సిటీబ్యూరో: డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ ధారసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మాన్‌గంజ్‌లోని బాల్యం చైల్డ్ కేర్ అనాథ శరణాలయానికి అనాథ పిల్లల కోసం ఎయిర్-కూలర్లు, భోజనాన్ని విరాళంగా అందజేశారు.

జై భీమ్

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజకీయ నాయకులు, అధికారులు, అనధికారులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

– అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం



టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..ఎస్ఎం.ముజీబ్ హుస్సేని, కేఆర్.రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, విక్రమ్ కుమార్



దారుసలాం ఎస్‌డీ.నగర్ వద్ద.. ప్రదీప్‌రాజ్, కార్తీక్, సూరి తదితరులు



చుడిబజార్‌లో..కాంగ్రెస్ నాయకులు బజ్జు గోప్, ఓంప్రకాష్



జీహెచ్ఎంసీ ట్యాంక్‌బండ్ ప్రధాన కార్యాలయంలో.. కృష్ణ, జబ్బారి, రాధాకృష్ణ



బీజేపీ నాయకులు ఆల పురుషోత్తమ్‌రావు, కార్పొరేటర్ లాల్‌సింగ్, సోమరాజ్ సింగ్



బిర్లా మందిర్ వద్ద.. మమతా గుప్తా, సంతోష్‌గుప్తా



నివాళులర్పిస్తున్న గోషామహల్ బీఆర్ఎస్ నేత సురేష్ ముదిరాజ్



నివాళులర్పిస్తున్న రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుడు మెట్టు శ్రీకాంత్



కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో..రాష్ట్ర బీజేపీ నాయకులు గోపాల్‌జీ, కీర్తిరెడ్డి, రామకృష్ణ



దయానంద్ వెజిటబుల్ మార్కెట్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో..



ఇమాంపురాలో..ఎన్‌బీఎస్ అధ్యక్షుడు మదిర సత్యనారాయణను సన్మానిస్తున్న ప్రతినిధులు



బహదూర్‌పురా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పులిపాటి రాజేష్ కుమార్, కన్నయ్యలాల్



నివాళులర్పిస్తున్న ఆర్చ్ బిషప్ దాసన్న



గోషామహల్‌లో.. గ్రేటర్ కాంగ్రెస్ నాయకులు ఎస్.ధన్‌రాజ్



ఉస్మాన్‌షాహిలో..ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్



శివగంగానగర్‌లో..బీజేపీ అధ్యక్షుడు ప్రభాకర్ రావు



నివాళులర్పిస్తున్న లాల్‌దర్వాజ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ తిరుపతి నర్సింగ్‌రావు



పోచమ్మ బస్తీలో.. రాజయ్య, రమేష్ కుమార్, రాజకుమార్



జియాగూడ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద.. కాశిబుగ్గ బాబన్న



జంగమ్మెట్‌లో..పర్వతాల రాజేందర్



ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.ఎం.నరసింహ్మ స్వామి



నేతాజీనగర్‌లో..



నిలోఫర్‌లో.. డాక్టర్ ఎన్.రవికుమార్, శ్రీనివాస్, డి.రవి



లక్ష్మీనగర్ చౌరస్తా వద్ద..శేఖర్‌రెడ్డి, జీవన్‌సింగ్ తదితరులు



గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో.. డాక్టర్ పి.వి.శ్రీనివాసరావు తదితరులు



బీజేపీ సీనియర్ నాయకులు ప్యారసాని వెంకటేష్, ప్రవీన్‌కుమార్, శ్రీధర్ యాదవ్



బీజేపీ సీనియర్ నాయకుడు గాడేపాగ జగ్జీవన్ రాం



విజయనగర్‌కాలనీ మహిళామండలిలో..



గుడిమల్కాపూర్‌లో..దేవర వంశీ తదితరులు



షేక్‌పేట్‌లో..



నవ తరంగిణి కల్చరల్ అండ్ యూత్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..



కోఠి ఈఎన్టీ ఆసుపత్రిలో..సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద చార్య, టీఎన్జీఓ అధ్యక్షులు రాజు తదితరులు



జాంబాగ్‌లో..కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తదితరులు



ఉప్పుగూడలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు.



మంగళ్‌ముఖి హనుమాన్ ఆలయం వద్ద..

నివాళులర్పిస్తున్న బోనాల శ్రీనివాస్ తదితరులు

ముగిసిన కుస్తీ పోటీలు

గన్‌ఫౌండ్రీ: ఆధునిక క్రీడలు ఎన్ని పుట్టుకువచ్చినా కుస్తీ పోటీలకు ఏ మాత్రం ఆదరణ తగ్గలేదని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితలు అన్నారు. మూడు రోజులుగా ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న 3వ మహావీర్ తెలంగాణ కేసరి కుస్తీ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో నగరానికి చెందిన ముస్తఫా బిన్ అలీ విజేతగా నిలవగా, సాయికిరణ్, కేఎల్ యాదవ్‌లు 2వ బహుమతిని అందుకున్నారు. ఈ పోటీల్లో గెలిచిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు భారీ గధను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..కుస్తీ అనేది ఒక యుద్ధ కళ అన్నారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 440 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీసీ నాయకులు చిన్న శ్రీశైలంయాదవ్, నవీన్ యాదవ్, నిర్వాహకులు మెట్లు శివ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజానికి బ్రహ్మా యోగా సంస్థ కృషి

అఫ్జల్‌గంజ్: బ్రహ్మ యోగా సంస్థ ద్వారా నిరంతరం యోగా కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్య సమాజానికి కృషి చేస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం బీజేపీ నాయకుడు ధినేష యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం బేగంబజార్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..అందరూ ఆరోగ్యకరంగా జీవనం గడిపే విధంగా బ్రహ్మ యోగా సంస్థ కృషి చేస్తుందన్నారు. తెలంగాణలోని ఆదిలాబాద్‌తో పాటు పలు జిల్లాల్లో బ్రహ్మయోగా ఆశ్రమాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కర్తర్‌సింగ్, నరేంద్ర బంధు, దయాల్ పహిల్వాన్, శ్రీనివాసరావు, భగవంత్ సింగ్, మహంత్ పాల్గొన్నారు.

తెలుగు భాషను రక్షించుకోవాలి

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో తెలుగు భాష కనుమరుగవుతున్న విధానం చూస్తుంటే ఆందోళన కలుగుతుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ భవాని ప్రసాద్ అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల స్వర్ణోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభల సూత్రదారి మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవ కేలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..తెలుగు భాషను రక్షించుకునేందుకు ప్రభుత్వాలతో పాటు సాంస్కృతిక సంస్థలు కూడా నడుంబిగించాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. అంతకు ముందు పాడనా తెలుగు పాట పేరిట నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, పద్మశ్రీ పురస్కార గ్రహీతలు ఆచార్య కొలకలూరి ఇనాక్, ఎల్లా వెంకటేశ్వరరావు, అక్కినేని నాటక కళాపరిషత్ అధ్యక్షులు సారిపల్లి కొండల్‌రావు, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ టి.గౌరీశంకర్, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ పాల్గొన్నారు.

అద్దె వాహనాల రూపంలో ప్రజాధనం దుర్వినియోగం

నాంపల్లి: వివిధ శాఖల్లో ప్రభుత్వ అధికారులు అద్దె వాహనాల రూపంలో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం జాతీయ అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులకు అద్దె వాహనాలను రద్దు చేసి శాశ్వత వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం చింతల బస్తీలోని తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం కార్యాలయానికి హాజరై ఆయన ప్రసంగించారు. ప్రతి ఏటా అద్దె వాహనాల కోసం చెల్లించే మొత్తంతో ప్రభుత్వ అధికారులకు శాశ్వత వాహనాలను సమకూర్చవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రతి ఏటా ప్రభుత్వ డ్రైవర్ల భర్తీ కూడా జరగాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ హాసం హుస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్దార్ మంజీత్ సింగ్, హైదరాబాదు జిల్లా అధ్యక్షుడు పద్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌రావు, రాష్ట్ర కార్యదర్శి అలీమ్ ఖాన్, ఎం.రామచంద్రం, పంతులు నాయక్, రఫీఉద్దీన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

అబిడ్స్: గుడిమల్కాపూర్ కూరగాయల, పూల మార్కెట్ వద్ద చెన్నకేశ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం నిర్వహించారు. ఖాజా వెంకట వసంత, అన్నపూర్ణ, సుజాత, భారతి, ప్రభావతి, ఆదిలక్ష్మి, మణి ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తరచు ఈ అన్నదాన సేవా కార్యక్రమం చేపడుతున్నట్లు వారు వివరించారు.